# యోబు 3వ అధ్యాయము

**1** ఆ తరువాత యోబు మాటలాడ మొదలుపెట్టి తాను పుట్టిన దినమును శపించెను.
2 యోబు ఈలాగు అనెను – 3 నా తల్లి గర్భద్వారములను అది మూయకనందుకునునా నేత్రములకు అది
బాధను మరుగుచేయనందుకునునేను పుట్టిన దినము లేకపోవును గాకమగపిల్ల పుట్టెనని ఒకడు చెప్పిన రాత్రి
లేకపోవును గాక.

4 ఆ దినము అంధకారమగును గాక పైనుండి దేవుడు దాని నెంచకుండును గాక
వెలుగు దానిమీద ప్రకాశింపకుండును గాక

5 చీకటియు గాఢాందకారమును మరల దానిని తమ యొద్దకు తీసికొనును గాక.
మేఘము దాని కమ్మను గాకపగలును కమ్మునట్టి అంధకారము దాని బెదరించును గాక

6 అంధకారము ఆ రాత్రిని పట్టుకొనెను గాక సంవత్సరపు దినములలో నేనొకదాననని అది
హర్షింపకుండును గాకమాసముల సంఖ్యలో అది చేరకుండును గాక.

7 ఆ రాత్రి యెవడును జననము కాకపోవును గాక దానిలో ఏ ఉత్సాహధ్వని పుట్టకుండును గాక

8 దినములు అశుభదినములని చెప్పువారు దానిని శపించుదురు గాక
భుజంగమును రేపుటకు నేర్పుగలవారు దానిని శపించుదురు గాక

9 అందులో సంధ్యవేళను ప్రకాశించు నక్షత్రములకు అంధకారము కమ్మను గాక
వెలుగుకొరకు అది యెదురుచూడగా వెలుగు లేకపోవును గాక

10 అది వేకువ కనురెప్పలను చూడకుండును గాక

11 పుట్టుకలోనే నేనేల చావకపోతిని? గర్భమునుండి బయలుదేరగానే నేనేల ప్రాణము విడువకపోతిని?

12 మోకాళ్లమీద నన్నేల ఉంచుకొనిరి?నేనేల స్తనములను కుడిచితిని?

13 లేని యెడల నేనిప్పుడు పండుకొని నిమ్మళించియుందును నేను నిద్రించియుందును, నాకు విశ్రాంతి
కలిగియుండును

14 తమకొరకు బీడుభూములయందు భవనములు కట్టించుకొనిన భూరాజులతోను మంత్రులతోను నేను
నిద్రించి నిమ్మళించియుందును.

15 బంగారము సంపాదించి తమ యిండ్లను వెండితో నింపుకొనిన అధిపతులతో నిద్రించి విశ్రమించి
యుందును.

16 అకాలస్తంభవమై కంటబడకయున్న పిండమువంటి వాడనై లేకపోయి యుందును.
వెలుగు చూడని బిడ్డలవలె లేకపోయి యుందును

17 అక్కడ దుర్మార్గులు ఇక శ్రమపరచరు బలహీనులై అలసినవారు విశ్రాంతి నొందుదురు

18 బంధింపబడినవారు కార్యనియామకుల శబ్ధము వినక యేకముగా కూడి విశ్రమించుదురు
19 అల్పులేమి ఘనులేమి అందరు నచ్చటనున్నారు దాసులు తమ యజమానుల వశమునుండి తప్పించుకొని
స్వతంత్రులైయున్నారు.
20 దుర్దశలోనున్నవారికి వెలుగియ్యబడుట ఏల? దుఃఖాక్రాంతులైనవారికి జీవమియ్యబడుట ఏల?
21 వారు మరణము నపేక్షింతురు దాచబడిన ధనముకొరకైనట్టు దానిని కనుగొనుటకై
వారు లోతుగా త్రవ్వుచున్నారు గాని అది వారికి దొరకక యున్నది.
22 సమాధికి చేరినప్పుడు వారు హర్షించి బహుగా సంతోషించెదరు.
23 మరుగుపడిన మార్గముగలవానికిని, దేవుడు చుట్టు కంచె వేసినవానికిని వెలుగు ఇయ్యబడనేల?
24 భోజనమునకు మారుగా నాకు నిట్టూర్పు కలుగుచున్నది నా మొఱ్ఱలు నీళ్లవలె ప్రవహించుచున్నవి.
25 ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది నాకు భీతి పుట్టించినదే
నామీదికి వచ్చుచున్నది.
26 నాకు నెమ్మది లేదు సుఖము లేదు విశ్రాంతి లేదు శ్రమయే సంభవించుచున్నది.

# Job 3

1 After this opened Job his mouth, and cursed his day.

2 And Job spake, and said,

3 Let the day perish wherein I was born, and the night in which it was said, There is a man child conceived.

4 Let that day be darkness; let not God regard it from above, neither let the light shine upon it.

5 Let darkness and the shadow of death stain it; let a cloud dwell upon it; let the blackness of the day terrify it.

6 As for that night, let darkness seize upon it; let it not be joined unto the days of the year, let it not come into the number of the months.

7 Lo, let that night be solitary, let no joyful voice come therein.

8 Let them curse it that curse the day, who are ready to raise up their mourning.

9 Let the stars of the twilight thereof be dark; let it look for light, but have none; neither let it see the dawning of the day:

10 Because it shut not up the doors of my mother’s womb, nor hid sorrow from mine eyes.

11Why died I not from the womb? why did I not give up the ghost when I came out of the belly?

12Why did the knees prevent me? or why the breasts that I should suck?

13For now should I have lain still and been quiet, I should have slept: then had I been at rest,

14With kings and counsellors of the earth, which build desolate places for themselves;

15Or with princes that had gold, who filled their houses with silver:

16Or as an hidden untimely birth I had not been; as infants which never saw light.

17There the wicked cease from troubling; and there the weary be at rest.

18There the prisoners rest together; they hear not the voice of the oppressor.

19The small and great are there; and the servant is free from his master.

20Wherefore is light given to him that is in misery, and life unto the bitter in soul;

21Which long for death, but it cometh not; and dig for it more than for hid treasures;

22Which rejoice exceedingly, and are glad, when they can find the grave?

23Why is light given to a man whose way is hid, and whom God hath hedged in?

24For my sighing cometh before I eat, and my roarings are poured out like the waters.

25For the thing which I greatly feared is come upon me, and that which I was afraid of is come unto me.

26I was not in safety, neither had I rest, neither was I quiet; yet trouble came.